నవ్య పజిల్

# పదగారడి-289

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ✱ | 2 | | 3 | | 4 | | ✱ |
| | ✱ | | ✱ | | ✱ | | ✱ | 5 |
| 6 | | ✱ | 7 | | | ✱ | 8 | |
| | ✱ | 9 | ✱ | ✱ | ✱ | 10 | ✱ | |
| ✱ | 11 | | | ✱ | 12 | | | ✱ |
| 13 | ✱ | | ✱ | ✱ | ✱ | | ✱ | 14 |
| 15 | | ✱ | 16 | 17 | | ✱ | 18 | |
| | ✱ | 19 | ✱ | | ✱ | 20 | ✱ | |
| ✱ | 21 | | | | | | ✱ | |

## ఆధారాలు

**అడ్డం**

2. ఆకాశంలో పుష్పమా? లభించదు...
6. రచనలోనూ వంటలోనూ ఇది కుదరాలి.
7. లేత కాదు. వ్యతిరేకం.
8. మౌనం పాటించువాడు.
11. వీణవంటిదే.
12. మృగం...? గొడ్డు....?
15. ఇది లేనిదే పొగరాదు.
16. వసంతం.
18. స్నేహం... మిత్రత్వం..?
21. శివుడు.

**నిలువు**

1. ఇదీ ఒకరకం పామేనా?
2. దుర్వాసన...
3. చెక్కుకాదు. పైకమే.
4. కుమార్తె.
5. గాలి..
9. లోకమే...
10. రోకలి...
13. మునుష్యుడు.. సినిమా తిరగబడితే..
14. వీరు 'బుద్ధి జాడ్య జనితో న్మాదుల్' అని ప్రవరుడు.
17. బృహద్రధుని రాజ్యం.
19. మాటాడ బడునది?
20. ద్విసంఖ్య...

**పదగారడి - 288 సమాధానాలు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ✱ | ✱ | 1 క్షీ | ర | 2 స | ము | 3 ద్రం | ✱ | ✱ |
| ✱ | ✱ | రం | ✱ | ర | ✱ | సం | ✱ | ✱ |
| 4 మా | ద్రి | ✱ | 5 వా | పి | క | ✱ | 6 పే | 7 వ |
| యా | ✱ | 8 సాం | ✱ | జం | ✱ | 9 అ | ✱ | ర |
| 10 బ | డ | బా | గ్ని | ✱ | 11 భా | వ | క | వి |
| జా | ✱ | రు | ✱ | 12 బెం | ✱ | ని | ✱ | క్ర |
| 13 రు | తే | ✱ | 14 క | డ | లి | ✱ | 15 భ | యం |
| ✱ | ✱ | 16 పా | ✱ | కా | ✱ | 17 చె | ✱ | ✱ |
| ✱ | ✱ | 18 స | న్న | య | భ | ట్టు | ✱ | ✱ |

నిర్వహణ: పెద్దిభొట్ల సుబ్బరామయ్య

కథాకళి

# జీవితం- ప్రతిధ్వని

'అమ్మా...' అంటూ జర్రున జారి కింద పడిపోయాడు అరవింద్!

తోడుగా వస్తున్న ఆనంద్ వెంటనే వెళ్లి చేయి సాయం పట్టి పైకి లేపి కూర్చోబెట్టాడు.

అరవింద్, ఆనంద్ మిత్రులు. కొండల్లో సాహస యాత్రకు (ట్రెకింగ్‌కు) వెళ్లారు. ఆ ప్రాంతానికి చుట్టూ కొండలు పరుచుకుని ఉన్నాయి. నల్లని కొండలు, నిటారైన కొండలు, నిలువైన కొండలు, ఎత్తైన కొండలు.

ఇద్దరు మిత్రులూ ఒకరికి ఒకరు సాయం అందించుకుంటూ మెల్లగా కొండలు ఎక్కుతున్నారు. ఇంతలో ఒక కొండ మీద పట్టుతప్పి అరవింద్ కింద పడిపోయాడు.



'అబ్బా.. ' బాధతో అరిచాడు అరవింద్.

ఆశ్చర్యం... వెంటనే ఎక్కణ్నుంచో మళ్లీ 'అబ్బా' అని వినిపించింది.

అరవింద్ వింతగా చూశాడు. ఈ చప్పుడు ఎక్కడిదా అని చుట్టూ పరికించాడు. ఎవరూ కనిపించలేదు అతనికి.

'ఎవరూ' అంటూ గట్టిగా అరిచాడు అరవింద్.

'ఎవరూ...' మళ్లీ వినిపించింది అతనికి!

'నేను అడిగిందానికి జవాబు చెప్పరేం?' మళ్లీ కేక వేశాడతడు.

'నేను అడిగిందానికి జవాబు చెప్పరేం?' మళ్లీ వినిపించింది.

'ధైర్యముంటే నా ముందుకు వచ్చి మాట్లాడండి' సవాల్ చేశాడు అరవింద్.

'ధైర్యముంటే మళ్లీ నా ముందుకు వచ్చి మాట్లాడండి' మళ్లీ అదే మాట వినిపించింది.

'ముందుకు రాకపోతే మీ అంతు తేలుస్తాను' బెదిరించాడు అరవింద్.

'ముందుకు రాకపోతే మీ అంతు తేలుస్తాను' మళ్లీ అదే బెదిరింపు వినిపించింది.

బెదిరిపోయాడు అరవింద్. ఏమీ అర్థం కాక ఆనంద్‌వైపు చూశాడు.

'మిత్రమా! అది ప్రతిధ్వని. చుట్టూ కొండలున్నాయి కదా! అందువల్ల నువ్వేం మాట్లాడినా మళ్లీ అదే నీకు వినిపిస్తుంది. నువ్వు ఆ కొండల్ని ప్రేమగా పలకరిస్తే, అవి కూడా నిన్ను ప్రేమగా పలకరిస్తాయి. నువ్వు బెదిరిస్తే అవి కూడా బెదిరిస్తాయి' చెప్పాడు ఆనంద్!

**నీతి:** మన జీవితం కూడా ప్రపంచమనే ఎత్తైన పర్వత శ్రేణుల మధ్య సాగుతూ ఉంది. జీవితమంటే మన చర్యల, మాటల ప్రతిధ్వనే! మనం ప్రపంచానికి మంచి ఇస్తే ప్రపంచం మనకు మళ్లీ మంచినే ఇస్తుంది. ప్రపంచానికి మనం చెడును ఇస్తే ప్రపంచం కూడా మళ్లీ మనకు చెడునే ఇస్తుంది. మనం మల్లె తీగలతో ఇంటిని నింపేస్తే అది మనకు సుగంధాన్ని ఇస్తుంది. ప్లాస్టిక్ కవర్లతో వీధుల్ని నింపేస్తే వరదల్ని సృష్టించి ఇస్తుంది. మనం ఎవరినైనా తిడితే మళ్లీ మనకు తిట్లే లభిస్తాయి. చిరునవ్వుతో చూస్తే మళ్లీ చిరునవ్వే కానుకగా వస్తుంది. మనం ఇచ్చే దాన్ని పెంచి మరింత ఎక్కువగా అందించే అక్షయ పాత్ర ప్రపంచం. అందువల్ల మనకేది కావాలో నిర్ణయించుకో. దాన్నే ఇతరులకు ఇవ్వు. అయితే మనకేది కావాలో సరిగ్గా నిర్ణయించుకోవడమే జీవితమంటే!

– తిగుళ్ళ కృష్ణమూర్తి